# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,10 జనవరి 2024




## కేంద్ర ఎన్నికల సంఘం సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి



**విజయవాడ/ఏలూరు,మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలకు సంబంధించిన సన్నద్ధత,ఓటర్ల జాబితాపై మంగళవారం విజయ వాడలోని నోవాటెల్ హెూటల్లో కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో ఎన్నికల సంఘం ప్రధానకమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ సమీక్షించారు. ఈ సమావేశానికి ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి హాజరయ్యారు.

## ఏసీబీకి చిక్కిన సిద్ధాంతం వీఆర్వో



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** మామిడి శెట్టి సత్యనారాయణ అనే రైతు నుండి 20 సెంట్లు భూమి రెవెన్యూ రికార్డులో నమోదు చేసేందుకు 10 వేల రూపాయలు వీఆర్వో ఏసుబాబు డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించిన సత్యనారాయణ. గతంలో 2వేల రూపాయలు ఇచ్చి మరో 8 వేల రూపాయలు మంగళవారం మధ్యాహ్నం అందజేస్తూ ఉన్న సమయంలో ఏసీబీ అధికారులు దాడులు చేసి వీఆర్వో ఏసుబాబును డి.ఎస్.పి శరత్ బాబు ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, ఐజిపి హెచ్‌డి రామకృష్ణ పర్యవేక్షణలో ఈ దాడి జరిగిందని డీఎస్పీ శరత్ బాబు వివరించారు.

## ఏలూరు జిల్లాలో కోడి పందాలు, జూద క్రీడలు నిషేధం

**పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ౹ హైకోర్టు ఉత్తర్వులు కచ్చితంగా పాటించాలి**

**కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వెల్లడి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు 2016 లో జారీ చేసిన ఉత్తర్వులు మేరకు కోడి పందాలు, బెట్టింగులు నిర్వహించుట, ప్రోత్సహించుట, పాల్గొనుట చట్టవిరుద్ధమని కలెక్టర్ పేర్కొన్నారు. సదరు ఉత్తర్వులను అతిక్రమించినచో సంబంధిత చట్టముల ప్రకారం శిక్షార్హులని హెచ్చరించారు. ఏలూరు జిల్లాలో ఎవరైనా పై ఉత్తర్వులను అతిక్రమించిన ఎడల సదరు సమాచారాన్ని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం. 08812-224519, సదరు విషయంపై తీసిన ఫొటోలు, వీడియోలను వాట్సాప్ నెం. 9491041428కు పంపవలసిందిగా కోరారు. అదే విధంగా ఏలూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, రెవిన్యూ డివిజనల్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎస్పీకార్యాలయం-9550351100, ఏలూరు ఆర్డీఓ కార్యాలయం - 08812-232044 , నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం,08656-232717,జంగారెడ్డిగూడెంఆర్డీఓ కార్యాలయం 8500668001నెంబర్లకుసమాచారం అందించవచ్చున్నారు.

## 25వ తేదీలోపు గిడ్డంగులు నిర్మాణం పూర్తిచేయాలి

**- జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈనెల 25వ తేదీ నాటికి 43 బహుళార్ధ ప్రయోజన గిడ్డంగులు నిర్మాణం పూర్తి చేయడంతోపాటు 18 గిడ్డంగులు డ్రయింగ్ యార్డ్ తో సహా పనులు పూర్తికావాలని మార్కెటింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , సంబంధిత కాంట్రాక్టర్లను జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం ఏలూరు జిల్లా నందు పేజ్-1లో నిర్మించుచున్నబహుళార్ధ ప్రయోజన గిడ్డంగులు పురోగతిని కాంట్రాక్టర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మార్కెటింగ్ డిపార్టుమెంటు, అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ డిపార్టుమెంటు, జిల్లా సహకార అధికారి, ఏలూరు, నూజివీడు డివిజన్ల డివిజనల్ సహకార అధికారి తదితరులతో సమీక్షించారు.

నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. లేనిచో బిల్లులు పేమెంట్ ప్రక్రియకు ఆలస్యం అవుతుందని, దానిని అధిగమించేందుకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, రానున్న 15 రోజులలో పై లక్ష్యాన్ని పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఏలూరు జిల్లా నందు ఫేజ్-1లో43గిడ్డంగుల నిర్మాణానికి గాను 41 గిడ్డంగులు వివిధ దశల్లో నిర్మాణములో ఉండగా అందులో 18 గిడ్డంగుల నిర్మాణం పూర్తి కాగా, 2 గిడ్డంగులు మాత్రమే డ్రయింగ్ యార్డ్‌తో సహా పూర్తి అయినవని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

### జెసితో రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి భేటి



**భీమవరం,మేజర్ న్యూస్ :**రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు ఇండెల లక్ష్మిరెడ్డి జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబర్ నందు మంగళవారం జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. సంబంధిత అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆహార కమీషన్ సభ్యులు మాట్లాడుతూ సోమవారం జిల్లా పర్యటనకు వచ్చానని పాలకొల్లు మండలం లంకలకోడేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను, నరసాపురం మండలం రుస్తుంబాధలో మున్సిపల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను, లింగబోయినచర్ల డాక్టరు బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసి భోజన వసతి, శానిటేషన్, విద్యార్థిని, విద్యాలతో ముఖాముఖి నిర్వహించామని అన్నారు. సివిల్ సప్లయిస్ గోడౌన్ స్టాకు, రిజిస్టర్లు పరిశీలించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డికి రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు ఇండెల లక్ష్మిరెడ్డి వివరించారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాద్, డియస్‌వో యన్.సరోజ, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

### 19న జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల



**తాడేపల్లి/ఏలూరు, మేజర్‌న్యూస్ :**ఈ నెల 19వ తేదీన ముఖ్య మంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి 400 కోట్ల రూపాయ లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం, విగ్రహ ఆవిష్కరణ చేస్తున్న సందర్భంగా లక్షలాదిగా విజయవాడ తరలిరావాలనిరూపొందించినపోస్టర్నుసజ్జల రామ కృష్ణారెడ్డి ఆవిష్క రించారు.వైయస్ఆర్ సీపీ నాయకులు,నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణా రెడ్డి చేతుల మీదుగా పోస్టర్ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఎస్సీ సెల్ నాయకులు బోదాల శ్రీనివాసరావు, నలకుర్తి రమేష్, మాల మహా నాడు అధ్యక్షుడు నత్తాయానారాజు,98 డిఎస్సి మాస్టర్ తోట ఎడ్వర్డ్ తదితరులు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పోస్టర్ రిలీజ్ చేశారు.

### సూర్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి శోభ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సంక్రాంతిముందస్తు వేడుకలు ఏలూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యాసంస్థల్లో ఘనంగా జరుగుతున్నాయి.ఈ వేడుక ల్లో భాగంగా ఏలూరులోని సూర్య విద్యాసంస్థల చైర్మన్ శేఖర్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు మంగళవారం నాడు సూర్య విద్యాసంస్థల ఆవరణంలో వివిధ వేషాధారణలతో, సంస్కృత కార్యక్రమాలతో విద్యార్థులు ఎంతగానో అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

### నేడే నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పోటీలు

**-నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ**

**ఏలూరు,మేజర్ న్యూస్:** సామాజిక సమత సంకల్పం.ఈ నెల 19వ తేదీన విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని "సామాజిక న్యాయ మహా శిల్పం"పేరుతో ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారని ఏలూరు నగర పాలక సంస్థకమీషనరు ఎస్.వెంకటకృష్ణతెలిపారు.ఆ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈనెల10వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.00 గంటలకు ఇంటర్మీడియేట్ ఆ పై చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు,26సంవత్సరాలవయసు దాటిన యువతి యువకులకు వేరువేరుగా వకృత్వ పోటీలు నిర్వహించబడును.పోటీలో నెగ్గిన విజేతలకుమొదటి బహుమతిగా3వేలరూపాయలురెండో బహుమతి గా 1000 రూపాయలు,వెలసి 8 వేల రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వబడును. ఏలూరు నగర కార్పొరేషన్ చే ప్రశంసా పత్రము బహుకరించడంజరుగుతుందన్నారు. ఇంటర్మీడియేట్ ఆపై విద్యార్థులకు ఆర్థికవేత్తగా అంబేద్కర్, విద్యార్థినులకు సామాజిక ఉద్యమ కారునిగాఅంబేద్కర్, మరియు యువకులకు - అంబేద్కర్, కుల నిర్మూలన -యువతులకు అంబేద్కర్,రాజ్యాంగ నిర్మాణం అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. అదే విదంగా 8 నుంచి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం2.00గంటలకు నిర్వహించబడతాయన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత

**ప్రభుత్వ విప్ ముదునూరి**



**నరసాపురం,మేజర్‌న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పురపాలక సంఘం 29 వార్డు అరుంధతి పేట లో రూ:15, లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం నిధులుతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనమును,రూ:9 లక్షలు 15 ఫైనాన్స్ తో నిర్మించిన సిసి రోడ్డు రూ :5 లక్షలు జనరల్ ఫండ్స్ నిర్మించిన కల్వర్టును మంగళవారం ముదునూరి ప్రసాద రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి ఉండాలన్నారు. మౌలిక వసతులకు ప్రభుత్వం అనేక నిధులను ఖర్చు చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర మును ముందు మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. గత ప్రభుత్వాలలో అభివృద్ధిలో నరసాపురం పట్టణం అంతంతమాత్రంగానే ఉందన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలు కాలంలో ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది అన్నారు. బస్టాండు, రైల్వే స్టేషన్ ,ప్రభుత్వ ఆసుపత్రి, కాటన్ పార్కు ఇలా అనేక కార్యక్రమాలను కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పట్టణంలో మంచినీటి చెరువు అభివృద్ధి, పైప్ లైన్ విస్తరణ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టి నరసాపురం పట్టణం రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన అన్నారు. వార్డులో దీర్ఘకాలంగా అపరిశుభ్రంగా ఉన్న చెరువు అభివృద్ధి చేయుటకు వార్డు ప్రజలు ముందుకు వస్తే నిధులు కేటాయించి చెరువును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రూ: 31లక్షలు విలువైన డిస్లాడ్జింగ్ వాహనాన్ని (పారిశుధ్య వాహనం) ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు' స్థానిక కౌన్సిలర్ సిర్రకాంతమ్మ, కోఆప్షన్ సభ్యులు వైకెస్, కౌన్సిలర్లు సోమరాజు దుర్గ భవాని, దిలీప్ మార్కండేయులు స్థానిక నాయకులు కిర్రా జానకిరావు, మెరిపె దుర్గారావు, యళ్లగడ్డ వలి, వంగలపూడి జకరయ్య, మున్సిపల్ డిఈ ఆర్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ సెంటర్లో బైటాయించిన అంగన్వాడీలు

**స్తంభించిన ట్రాఫిక్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:**అంగన్వాడీలపై తాళాలు బద్దలు కొట్టడం, బెదిరింపులు చేయడం, ఎస్మ ప్రయోగించడం కాదు దమ్ముంటే మమ్మల్ని అరెస్టు చేయండి అంటూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన జైలు భరోకార్యక్రమం ఏలూరులో విజయవంతంగా జరిగింది. ఏలూరు స్థానిక కలెక్టరేట్ ధర్నా శిబిరం నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రదర్శన ఫైర్ స్టేషన్ సెంటర్‌కు చేరి భారీ ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి మా డిమాండ్లు పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం నిర్వహించారు.. . ఫైర్ స్టేషన్ సెంటర్లో రోడ్డుపై సుమారు గంటసేపు బైఠాయించి ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం మొండిపట్టు వీడాలని, అంగన్వాడీలపై నిర్బంధాన్ని దాడులను ఆపాలని నినదించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలనేది కూడా చూడకుండా గత 29 రోజులుగా అంగన్వాడీలను నడిరోడ్డు మీద నిలబెట్టిన ప్రభుత్వం బరితెగించి తాళాలు బద్దలు కొట్టడం బెదిరింపులకు దిగడం ఎస్మా వంటి చట్టాన్ని అడ్డదిడ్డంగా ప్రయోగించడంప్రభుత్వంయొక్కడొల్లతనాన్ని బయట పెడుతుందని అన్నారు. వారి పైన కాదు దమ్ముంటే మమ్మల్ని అరెస్టు చేయండి అని సిఐటియు నాయకులు హెచ్చరించారు. ఎన్నికల అప్పుడు మాత్రమే కార్మికులు ఉద్యోగులు ఈ ప్రభుత్వానికి అవసరమన్నట్టు గుర్తు కు వస్తారని మిగతాకాలంలో ఎందుకూ పనికిరారు అన్నట్లు చూస్తున్న ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఎన్నికలప్పుడు వాగ్దానాలు చేయటం తర్వాత మాట మార్చడం పాలకులకు అలవాటుగా మారిపోయిందని అన్నారు. మీతప్పులనుప్రజలుప్రశ్నించరు అనుకో వడం మీ అమాయకత్వం అని ప్రజలు ప్రశ్నించడం అంటూ వస్తే మీ పరిస్థితి ఏమిటోఆలోచించుకోవాలన్నారు.కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉంటే ఒక్కదానికి కూడా సమాధానం చెప్పకుండా ప్రభుత్వం పారిపోతుందని అన్నారు. పాలకులు ఇప్పటికైనా తమ విధానాలను మార్చుకోవాలని, పనిచేసే వాళ్ళకి కనీస వేతనాలు, పని భద్రత కల్పించాల్సిన బాధ్యతప్రభుత్వానిదే అన్నారు.అంగన్వాడీల సమస్యలను, మున్సిపల్ కార్మికుల సమస్యలను, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలనిడిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐసిటియు, టిడిపి, జనసేన, కాంగ్రెస్ నాయకులు అంగన్వాడీలకు సంఘీభావం తెలుపుతూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధిపై చిత్తశుద్దిలేని పాలకులు







**-సిపిఎం ప్రదర్శన-రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు**

**-భూములు పంచకుండా అభివృద్ధి సాధ్యం కాదు**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**ఏలూరు,మేజర్ న్యూస్:**జిల్లా సమగ్రాభివృద్ధిపై పాలకులకు చిత్తశుద్ధి లేదని సిపిఎ రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు. జిల్లాల విభజన అనంతరం ఏర్పడిన ఏలూరు జిల్లా మెట్ట, ఏజెన్సీ ప్రాంతాలతో రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల మాదిరిగా వెనుకబడిన జిల్లాగా అభివృద్ధికి దూరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఏలూరులో నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు సందర్భంగా మంగళవారం స్థానిక కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా సమగ్రాభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో పేదలకు పంచేందుకు 16 రకాల ప్రభుత్వ భూములు 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నాయని చెప్పారు. జిల్లాలో 6 లక్షల మంది భూమి లేని వ్యవసాయ కార్మికులకు భూ పంపిణీ జరిగితేనే జిల్లాలో నిజమైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

**విద్య,వైద్య రంగాల పట్ల నిర్లక్ష్యం తగదు-ఎమ్మెల్సీ ఐ.వి**

కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటల్స్ లో అధిక ఫీజులు వసూలు చేయడం వలన పేదలు సరైన వైద్యం అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ అభివృద్ధి చేసి పేదలకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వలన పేదల పిల్లలు చదువులకు దూరం అవుతున్నారని చెప్పారు.

**వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కావాలి చేయాలి-మంతెన**

జిల్లాలో ఆయిల్ పామ్, కొబ్బరి, కోకో, మామిడి, జీడి మామిడి,నిమ్మ, ఉద్యాన పంటలు విస్తీర్ణమే అధికంగా ఉందని చెప్పారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. తద్వారా రైతుల కనీస ధరలు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.ఏలూరు జిల్లా సమగ్ర అభివృద్ధి పై మేధావులతో, నిపుణులతో చర్చలు జరిపి నివేదిక తయారు చేసి దాని ఆధారంగా ఉద్యమాలు సాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ఆయన చెప్పారు. కొల్లేరు కాంటూరు ఐదు నుండి మూడు కు కుదించాలని డిమాండ్ చేశారు.ఎకోసెన్సిటివ్‌జోన్ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు.సదస్సు వేదిక పైకి వక్తలను, ఆహ్వానితులను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ ఆహ్వానించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.కిషోర్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు బి సోమయ్య, గుడిపాటి నరసింహారావు, పి. రామకృష్ణ,తామా ముత్యాలమ్మ,పి.మంగరాజు,ఎం.జివరత్నం,తెల్లందుర్గారావు,వై. నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు పండగలపై అవగాహన కల్పించాలి



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** చింతలపూడి పట్టణంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల్లోసంక్రాంతిసంబరాలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల అధ్యాపకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. భోగిపళ్ళతో, భోగిమంటలతో పాఠశాలల అందంగా అలంకరించి గాలిపటాలను ఎగరవేస్తూ, గంగిరెద్దుల సందడితో హరిదాసుల కీర్తనలతో సంక్రాంతి సంబరాలను జరిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పాఠశాల నుండి పిల్లలకు పండగల పై అవగాహన కల్పించాలని, ఆటపాటలతో అందరూ సంతోషంతో గడపడం నేర్చుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఏజీఎం పార్థసారధి రీజనల్ ఇంచార్జ్ ఉదయభాస్కర్ ప్రిన్సిపాల్ సురేష్ డిన్ మధుబాబు ప్రైమరీ ఇన్చార్జ్ ఝాన్సీ ప్రీ ప్రైమరీ ఇంఛార్జి రాజేశ్వరి పాల్గొన్నారు.

### కొండ రెడ్డి గిరిజనుల అభివృద్ధికి కృషి

**ఇంటింటికి ఉచితంగా ఎలక్ట్రికల్ మీటర్లు**

**ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్య తేజ**



**బుట్టాయిగూడెం ,మేజర్ న్యూస్ :** కొండ రెడ్డి గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్య తేజ స్పష్టం చేశారు. మండలంలోని రామ నర్సాపురం గ్రామంలో కొండ రెడ్డి గిరిజనులకు ఉచితంగా అందజేసిన ఎలక్ట్రికల్ మీటర్లను పిఓ సూర్యతేజ మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని కొండరెడ్డి గిరిజనులతో సమావేశమై వారి సమస్యలను ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిఓ సూర్య తేజ మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న కొండరెడ్డి గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన అన్నారు. గ్రామంలోని నెలకొన్న సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. గ్రామంలో ఉన్న తమ పిల్లల్ని చదివించుకోవాలని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు వసతులు కల్పిస్తుందని తెలియజేశారు. సంక్షేమ హాస్టల్ లోని విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందిస్తున్నామని ఇంటిని మైమరిపించే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన వివరించారు. మీరు మీ పిల్లల్ని చదివించుకుంటే వారి కాళ్ళ మీద వారు నిలబడతారని ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. ఆయనతోపాటు ఎలక్ట్రికల్ డి ఈ రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

### 102కోడి కత్తులు స్వాధీనం, ఒకరి అరెస్టు



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాలపై కొయ్యల గూడెం మండలము లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలలో భాగంగా ఎస్ఐ విష్ణువర్ధన్ కి రాబడిన సమాచారం మేరకు మంగళవారం కొయ్యల గూడెం మండలం కన్నాయి గూడెం గ్రామంలో రాబోయే సంక్రాంతి పండుగలో నేపథ్యములో కోడి పందాలుకి ఉపయోగించే పాత కత్తులకు సాన పెట్టీ కొత్త కత్తులుగా తయారు చేసే గంగాధర్ని పిచ్చయ్య చారి అతని వద్ద 102 కత్తులు ను స్వాధీనము చేసుకొని కత్తుల తయారు కి వాడే సాన పెట్టే రెండు రోలర్లు ను స్వాధీన పరుచుకుని ముందస్తు చర్యలు భాగంగా అతను మరల చట్ట వ్యతిరేక పనులు చేయకుండా కోయ్యల గూడెం తహిసిల్దర్ ఎదుటి హాజరు పర్చి బైండోవర్ చేసినట్లుగా కొయ్యాల గూడెం ఎస్ఐ తెలియ చేసినారు.

### శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరులో స్థానిక శాంతినగర్‌లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఏలూరు నగరపాలక సంస్థ పెద్దబాబు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పలు సంస్కృత కార్యక్రమాల్లో విద్యార్థులతో మేయర్ పాల్గొని కాసేపు సందడి చేశారు.

